క్లుప్తంగా

తెగుళ్లు నివారించుకోవాలి



కూడేరు: కంది పంటను పరిశీలిస్తున్న ఏడీఏ రవి

కూడేరు: ముందస్తు చర్యలతో పంటలకు సోకే తెగుళ్లకు అడ్డుకట్ట వేయవచ్చని అనంతపురం డివిజన్ వ్యవసాయ శాఖ ఏడీఏ రవి అన్నారు. సోమవారం ఆయన ముద్దలాపురంలో కంది, బ్యాడి మిర్చి పంటలను పరిశీలించారు. ఏఓ విజయకుమార్, ఏఈఓ శైలజ, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఎంపీఈఓలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

కళ్యాణదుర్గం రూరల్: పౌష్టికాహారం తీసుకుంటేనే చిన్నపిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ లక్ష్మీప్రసన్న తెలిపారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో పౌష్టికాహార పోస్టర్లు ఆర్డీఓ రాణీసుస్మిత విడుదల చేశారు. డాక్టర్ రాజేష్, మెడికల్ ఆఫీసర్ ప్రసన్న భారతి, ఐసీడీసీ సూపర్‌వైజర్ ఓబుళమ్మ పాల్గొన్నారు.

అనుమతి తప్పనిసరి

కళ్యాణదుర్గం రూరల్: వినాయక చవితిని పురస్కరించుకుని వినాయక మంటపాల నిర్వాహకులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని డీఎస్పీ రవిబాబు తెలియజేశారు. సోమవారం పట్టణంలోని రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉత్సవ నిర్వాహకులు సెల్: 7995095800లో వాట్సాప్‌లో నిర్వాహకుల వివరాలు నమోదు చేయాలన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలని నిరసన

ఉరవకొండ: ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమిస్తామని ఏపీటీఎఫ్ నాయకులు హెచ్చరించారు. సోమవారం సీపీఎస్, జీపీఎస్, యూపీఎస్‌లకు వ్యతిరేకంగా పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ ఏపీటీఎఫ్ నాయకులు నిరసన ర్యాలీ, ధర్నా చేశారు. ఏపీటీఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి హనుమప్ప మాట్లాడారు. ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాండు రంగ, ఓబన్న, రామాంజనేయులు పాల్గొన్నారు.

ధరలు తగ్గించాలని నిరసన

ఉరవకొండ: పెరిగిన నిత్యావసర ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఉరవకొండ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలియజేశారు. స్థానిక సీపీఐ కార్యాలయం నుంచి క్లాక్‌టవర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సీపీఐ తాలుకా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడారు. వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్, ప్రసాద్, మల్లేష్, తోపుడు బండ్ల యూనియన్ నాయకులు చక్రధర్, హనమంతు, ధనంజయ పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

గుమ్మఘట్ట: మండలంలోని జె.వెంకటంపల్లికి చెందిన తన భార్య నిర్మల (40) కనిపించలేదని భర్త హనుమంతరెడ్డి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

తహసీల్దార్‌ను కలిసిన జెడ్పీటీసీ

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో జెడ్పీటీసీ బొమ్మన్న సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అభివృద్ధిపనులకు సహకరించాలని తహసీల్దార్‌ను కోరారు. కార్యకరమంలో ముద్దినాయనపల్లి సర్పంచ్ చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

కళ్యాణదుర్గం రూరల్: ద్విచక్ర వాహనాలను అపహరించుకెళుతున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలను డీఎస్పీ రవిబాబుతో కలసి సీఐ హరినాథ్ వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 11న కళ్యాణదుర్గంలోని ఉమానగర్‌కు చెందిన వహబ్‌ఖాన్ ద్విచక్ర వాహనం అపహరణకు గురైంది. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టిన పోలీసులు... సోమవారం కుందుర్పి రోడ్డులోని బ్రహ్మయ్య గుడి వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఎనుమలదొడ్డికి చెందిన బోయ పాతన్నను అరెస్ట్ చేసి, అతని నుంచి 16 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. పాతన్నపై బెళుగుప్ప, అనంతపురం, బళ్లారి, కళ్యాణదుర్గం, పావగడ తదితర పోలీస్ స్టేషన్లలో 23 కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు.

వైభవంగా గంగమ్మ జాతర



దొణవద్ద పూజలు చేస్తున్న మహిళలు

రాయదుర్గం:టి.వీరాపురంలో దోణగంగమ్మ జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ మూర్తిని ప్రత్యేక రథంపై అధిష్టింపజేసి గ్రామ శివారులో ఉన్న దొణ వద్దకు చేర్చారు. గంగపూజ అనంతరం పవిత్ర స్నానాలు ఆచరించి నైవేద్యాలు సమర్పించారు. జెడ్పీటీసీ హొన్నే మల్లికార్జున, మాజీ ఎంపీపీ హొన్నే భారతి, గ్రామ సర్పంచ్ ఓ బు లమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

కళ్యాణదుర్గం: కర్ణాటక మద్యాన్ని రవాణా చేస్తూ ఇద్దరు పట్టుబడ్డారు. వివరాలను డీఎస్పీ రవిబాబు వెల్లడించారు. సోమవారం బోరంపల్లి వద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కూడేరు మండలం అరవకూరు, అంతరగంగ కు చెందిన శివప్రసాద్, రామాంజనేయులను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి 576 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు.



రాయదుర్గం: మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మెట్టు గోవిందరెడ్డి



ఉరవకొండలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కళ్యాణదుర్గంలో డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు ఉమా, బోయ తిప్పేస్వామి తదితరులు

- రాయదుర్గం,కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో ఊరూవాడా వైఎస్సార్ వర్ధంతి
- రాయదుర్గంలో 'మెట్టు' ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

రాజన్నా.. నిను మరువలేమన్నా!



వజ్రకరూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు, కార్యకర్తలు



కణేకల్లులో మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కంబదూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



డీ హీరేహాళ్‌లో ..

రాయదుర్గం/ఉరవకొండ /కళ్యాణదుర్గం: నమస్తే అన్నా .. నమస్తే అక్కా... నమస్తే చెల్లెమ్మా..అంటూ ఆప్యాయంగా పలకరించే పేదల పెన్నిధి, రైతు బాంధవుడు, బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సోమవారం నిర్వహించారు. రాయదుర్గంలో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక రోడ్లు, భవనాలశాఖ అతిథి గృహం పక్కనున్న వైఎస్సార్ విగ్రహానికి,శాంతినగర్ వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో వైఎస్సార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, నాయకుడు పొరాళ్ల శివా, జెడ్పీటీసీ హొన్నే మల్లికార్జున, కోఆప్షన్ సభ్యుడు దిలవర్‌బాష, కడ్డిపుడి నజీర్, కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, పొరాళ్ల గోవిందరాజులు, పైతోట సంజీవ, గౌని లావన్య, శారద, శ్రీలక్ష్మి, కొంతెం దేవరాజు, తట్టే మంజునాథ, బండి అజయ్, ఐనాపునం మంజునాథ, షబ్బీర్, వార్డు ఇన్‌చార్జులు గౌని శ్రీరామిరెడ్డి, బషీర్, నిజామ్, దివాకర్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, ఆర్టీ కాంతారెడ్డి, శివారెడ్డి, పాటిల్ వెంకటరెడ్డి, పైతోట రఘు, నాయకులు పాల్గొన్నారు.

డీహీరేహాళ్ మండలంలో... వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ భోజరాజ్‌నాయక్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. సర్పంచులు లక్ష్మి, వాల్మీకి మల్లికార్జున, శ్రీనివాసరెడ్డి, నాయకులు సందీప్ పాటిల్, పులకూర్తి చంద్ర, ఎస్టీసెల్ కార్యదర్శి శివానాయక్, నల్లబండ్ల వన్నూరప్ప, సింగాడి జగదీష్, సింగాడి మంజునాథ, తొండె వెంకటేశులు, ధర్మేంద్ర పాటిల్ పాల్గొన్నారు.

కంబదూరు: సంక్షేమ ప్రదాత వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ శ్రేణులు కొనియాడారు. కంబదూరు మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి వేడుకల్లో జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, హనుమంతరాయుడు, మండల కన్వీనర్ బాలరాజు, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, సీనియర్ నాయకులు తిమ్మరాయుడు, డాక్టర్ బొమ్మయ్య, వైస్ ఎంపీపీ భీమేష్, సర్పంచ్ సాకే తిమ్మప్ప, ఎంపీటీసీలు మీసేవ కుమార్, సోమశేఖర్, మల్లేష్,కో ఆప్షన్ సభ్యుడు ఫయాజ్, నాయకులు అండేపల్లి రామాంజనేయులు, మల్లూరి వెంకటేశులు, విల్సన్, కొడతల ప్రసాద్, రమేష్, రాజు, ఆలీబాష, గోపి, రామస్వామి, ఈడిగ పవన్, అబ్బాస్, ఒంటారెడ్డిపల్లి వెంకటేశులు, హనుమంతరాయుడు, బేల్దారి హనుమంతరాయుడు, రామకృష్ణ, అనిల్, దాదు, బాబు, బెస్త నాగరాజు, వడ్డే గంగన్న, కిరణ్, ఎల్.ప్రకాష్, శ్రీరాములు, శ్రీకాంత్, నోవా తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : పేదల పక్షపాత వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ బ్రహ్మసముద్రం నాయకులు అన్నారు. మం డల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బసవరాజు, సీనియర్ నాయకులు కోనాపురం గంగాధర, మహదేవప్ప, నాయకులు కరణం రాహుల్, పాలబండ్ల చంద్రశేకర్ రెడ్డి, పాతలింగప్ప, ఎంపీటీసీలు నాగలక్ష్మీ, నరసింహులు, మాజీ సర్పంచ్ లు నరసింహులు, వడ్డే వెంకటేశ్, నాయకులు ఎరడికెర ఎర్రిస్వామి, తిమ్మారెడ్డి, నజీర్, బాధ పల్లప్ప, మహేష్ స్వామి, గంగాధర, ఎస్సీసెల్ అధ్యక్షుడు దేవపుత్ర, వేపులపర్తి మంజునాథ, ఎల్లప్ప, మోహన, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: శెట్టూరు మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ సోమనాథ రెడ్డి, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, నాయకులు హరినాథ రెడ్డి, ఎమ్మెస్ రాయుడు, తిప్పేస్వామి, బొమ్మక్క రమేష్, సర్పంచులు సత్యనారాయణ రెడ్డి, గంగాధర, వెంకటేశులు, నాయకులు మహాబలి, రాజశేఖర్ రెడ్డి, రామాంజనేయులు, టైలర్ వన్నూరుస్వామి, లింగప్ప, నాగేంద్ర, లక్ష్మన్నమూర్తి, గోపి, రఘు, శ్రీరాములు, నాగేంద్ర రెడ్డి, మహ్మద్, నాగరాజు, దేవిలాల్ పాల్గొన్నారు.

కణేకల్లు: కణేకల్లులో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిపారు. మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, డాక్టర్ సోమన్న, కోకుర్తి జయరామిరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యండ్రకాయల వన్నూరప్ప, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, వై.చంద్రమోహన్‌రెడ్డి సర్పంచులు కోకుర్తి భాస్కర్‌రెడ్డి, సొల్లాపురం భాస్కర్ రెడ్డి, ఫణీంద్రగౌడ్, నాయకులు మాల్యం తిప్పారెడ్డి, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, హళ్లినాగరాజు, మద్రేగౌడ్, కెనిగుంట రామిరెడ్డి, వేమన, కృష్ణారెడ్డి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. జక్కలవడికిలో: సర్పంచు శారద, ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి, నాయకులు హనుమంతరెడ్డి, బోయ రమేష్, గిర్రప్పరెడ్డి, భీమిరెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు.

పేదల పాలిట పెన్నిధి వైఎస్సార్

ఉరవకొండ: పేదల పాలిట పెన్నిధి వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ నాయకులు కొనియాడారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి స్వగ్రామం రాకెట్లతోపాటు ఉరవకొండ మండల వ్యాప్తంగా వైఎస్సార్ వర్ధంతిని జరుపుకున్నారు. ఎంపీపీ నరసింహులు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలితమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాకెట్ల అశోక్, చందాచంద్రమ్మ, బసవరాజు, ఏసీ ఎర్రిస్వామి, సింగాడి తిప్పయ్య, బళ్లారి ఆసీఫ్, శర్మాస్, మూలగిరిపల్లి ఓబన్న, ఈడిగ ప్రసాద్, జోగి వెంకటేష్, కొడిగి గోవిందు, సాధుకుల్లాయిస్వామి, పచ్చిరవి, ఆంజి, మల్లి, ప్రకాష్, రామకృష్ణ, సర్పంచులు సిద్దు, నాగన్న, ధనంజయ, హనుమప్ప, భీమా, కాసుల అంజి, సుద్దాల వెంకటేష్, షేక్షానుపల్లి రంజాన్, నాగభూషణం, ప్రసాద్, ఆరెరాజ, వడ్డే ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: గుమ్మఘట్ట, పూలకుంట క్రాస్, ఆర్.కొత్తపల్లి గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజేష్, ఎంపీటీసీ గోవింద, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవింద, నారాయణరెడ్డి, కురుబ రామాంజినేయులు, రాఘవేంద్రరెడ్డి, అనంతరెడ్డి, కేఎం రాజు, ఖాజాహుస్సేన్, మల్లికార్జున, లక్ష్మీరెడ్డి, వన్నూరుస్వామి, తిమ్మప్ప, నాగిరెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: బొమ్మనహాళ్ మండల కేంద్రంతోపాటు ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, గోవిందవాడ, గోనేహాళ్‌క్రాస్ , ఉంతకల్లులో వైఎస్సార్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. మండల కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పయ్యావుల సత్యన్న, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్ పరమేశ్వర, కృష్ణ, కోటేశ్వరరెడ్డి, ఈరన్నగౌడ్, తిప్పేస్వామి, నాయకులు ప్రసాద్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, వన్నూరుస్వామి, జీఎం నాయుడు, ఫొటో బసవరాజు, బుజ్జి, వెంకటేశులు, లక్ష్మీనారాయ ణ, రాముడు, హనుమేష్, సుధాకర్, జగన్, అనిల్ పాల్గొన్నారు.

పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్సార్..

కళ్యాణదుర్గం: తెలుగు రాష్ట్రాల్లో వైఎస్సార్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయతిప్పేస్వామి, సీనియర్ నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు పేర్కొన్నారు. కళ్యాణదుర్గంలోని వైఎస్సార్ పార్కులో సోమవారం వైఎస్సార్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ తలారి రాజ్‌కుమార్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శులు ఆంజనేయులు, జోసెఫ్ కిశోర్, వైస్ ఎంపీపీ కాంతమ్మ, కౌన్సిలర్లు లక్ష్మన్న, పరమేశ్వరప్ప, సీనియర్ నాయకులు తిరుమల వెంకటేశులు, దొడగట్ట నారాయణ, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షేక్షావలి, రేవన్నగౌడ్, పరంధామ రెడ్డి, ఉమాపతి, తలారి సత్తి, యర్రంపల్లి కృష్ణమూర్తి, ఆక్కులప్ప, దిశా ఫౌండేషన్ అధ్యక్షురాలు చందన శివాజీ, కేశవ్‌గౌడ్, నాగరాజు, హరి, చరణ్, చిన్నా, మంజు, ఉమేష్, ఇబ్రహీం, రవికుమార్, రామాంజనేయులు, మర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: స్థానిక వైఎస్సార్ పార్కులో కాంగ్రెస్ పార్టీ, వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కాంగ్రెస్ పీసీసీ సభ్యుడు రాంభూపాల్ రెడ్డి, తిమ్మప్ప, సీనియర్ నాయకులు మల్లయ్య, కృష్ణమూర్తి, కరీంసాబ్, బలరాం రెడ్డి, గోవిందప్ప, రామాంజనేయులు, రవి, రమేష్, నాగభూషణ చౌదరి, కుళ్లాయప్ప, మంజు, ముత్యాలన్న, వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు మోరేపల్లి నారాయణ, సురేష్‌బాబు, వెంకటేష్ నాయక్, వినియోగదారుల సంఘం అధ్యక్షుడు చల్లా కిశోర్ పాల్గొన్నారు.

విడపనకల్లు: మండల వ్యాప్తంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు సోమవారం నిర్వహించారు.వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసన్న, జెడ్పీటీసీ హనుమంతు, కరణం భీంరెడ్డి, దేశాయ్ ఎంపీటీసీ తిమ్మారాజు ఓబుశేసు, ఉమాశంకర్, సిద్దార్థ, బీసీ సెల్ నాయకులు కేశన్న, కురుబ గిరిబాబు, బోయ నాగేంద్ర, బోయ రాజశేఖర్, బోయ శ్రీరాములు, మంగలి హనుమంతు, రాజశేఖర్, కావలి వెంకటేశులు, రఘురాం, హనుమంతు యాదవ్, అశోక్, కురుబ రామన్న, తలారి లక్ష్మన్న, మహబూబ్ పీరా రమేష్ పాల్గొన్నారు.

బెళుగుప్ప: బెళుగుప్ప మండల వ్యాప్తంగా, బెళుగుప్ప తండా, నక్కలపల్లి, రామసాగరం గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు మండల కన్వీనర్ మచ్చన్న ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు త్రిలోక్ రెడ్డి, మాజీ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, మాజీ ఏడీసీసీబీ డైరెక్టర్ శివలింగప్ప, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు రామేశ్వరరెడ్డి, గాంగ్యానాయక్, గంగవరం, రామసాగరం ఎంపీటీసీలు ప్రసాద్, వీరబొమ్మన్న, సర్పంచ్‌లు రుద్రానంద, రామిరెడ్డి, రమేష్, ఉప సర్పంచ్ పాతన్న, నాయకులు గోవిందరెడ్డి, పూల ప్రసాద్, పాల తిప్పేస్వామి, ఎస్సీసెల్ తిప్పేస్వామి, ఎస్సీసెల్ తిప్పేస్వామి నాయక్, అంగడి ఎర్రిస్వామి, నరిగన్న, సుంకానాయక్, ధనుంజయ, అనిల్, వేణుగోపాల్ నాయక్, తిమ్మారెడ్డి, నరసింహారెడ్డి, రాముఠాయల్, ముత్యాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ వైఎస్సార్ వర్ధంతి వేడుకలు జరిపారు. జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సింగిల్ విండో డైరెక్టర్ వన్నూరెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, సర్పంచులు మారుతేశ్వరి, అతావుల్లా, కురుబ సంఘం మండల అధ్యక్షుడు మర్చంట్ గోపాల్, ఎంపీటీసీ రాయుడు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండల వ్యాప్తంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. ఎంపీపీ రమావత్‌దేవి, మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, సర్పంచులు మోనాలిసా, మల్లెల జగదీష్, శివాజీనాయక్, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవికాంతరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాకెట్ల బాబు, ఎస్టీసెల్ అధ్యక్షుడు చంద్రానాయక్, ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు కిష్టప్ప, బీసీ సెల్ కార్యదర్శులు నెట్టికల్లు, వీరభద్రగౌడ్, వైఎస్సార్‌సీపీ నాయకులు భరత్‌రెడ్డి, నల్ల బోతులరాజు, రఘుపతి, ప్రభుదాస్, జీరాక్సు శివ, సూరప్ప, కిష్టన్న, బెస్తనాగరాజు, బెస్తమల్లి, బెస్త ఆది, రమేష్, భీమా, భూమన్న, సామా నాయక్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత కరువు నివారణే 'వైఎస్సార్' లక్ష్యం

- మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి

కూడేరు: తెలుగు రాష్ట్రాల్లో శాశ్వత కరువు నివారణే వైఎస్సార్ లక్ష్యమని, ఆయన ప్రజల మనసుల్లో చిర స్థాయిగా నిలిచిపోయారని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కూడేరు, ఇప్పేరులో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గొప్ప విజనరీ ఉన్న వ్యక్తి అని కొనియాడారు. ఆయన హయాంలో పేద ప్రజలకు సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. 86 నీటి పారుదల ప్రాజెక్టుల పనులను ప్రారంభించి, 45 వరకు పూర్తి చేశారన్నారు. పీఏబీఆర్ జలాశయం నీటి నిలువ సామర్థ్యాన్ని 10 టీఎంసీలకు పెంచి, తాగునీటి ప్రాజెక్టులను నిర్మించారన్నారు. వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా నేత సీపీ వీరన్న, ఎంపీపీ నారాయణ రెడ్డి, జెడ్పీటీసీ అశ్వని, వైస్ ఎంపీపీ దేవ, మండల కన్వీనర్ రామచంద్రా రెడ్డి, సర్పంచులు హనుమంత రెడ్డి, ధనుంజయ్య, ఓబులేసు, ఎంపీటీసీలు రమేష్, శివలాల్ రెడ్డి, నాయకులు మదన్‌మోహన్ రెడ్డి, రమేష్ నాయక్, కిష్టప్ప, సుబ్బారెడ్డి, గంగాధర్, మంజునాథ్ రెడ్డి, నరేష్, రామచంద్ర, శ్రీకాంత్, శీనా, శంకర్ నాయక్, ఎర్రిస్వామి, పరమేశ్వర రెడ్డి పాల్గొన్నారు.



బొమ్మనహాళ్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న నాయకులు



జక్కలవడికి గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గుమ్మఘట్టలో వైఎస్సార్ వర్ధంతికి హాజరైన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



కుందుర్పిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

వైఎస్సార్‌తోనే వెలుగు



కొనకొండ్లలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యువనేత వై.భీమిరెడ్డి

వజ్రకరూరు: పేదల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి తనయుడు, ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భీమిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కొనకొండ,గూళ్యపాళ్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచులు నంచర్ల ఇందిరమ్మ, కురుబ లక్ష్మయ్య, ఎంపీటీసీలు పాపన్న, మునయ్య, ము ద్దయ్య, ఈశ్వరమ్మ, మాజీ ఎంపీపీ రామచంద్ర, వైఎస్సార్ సీపీ నాయకులు నారాయణ, మునిస్వామి, నరేంద్రగౌడ్, కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



బెళుగుప్పలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



రాకెట్లలో స్వీట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బ్రహ్మసముద్రంలో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మాట్లాడుతున్న నాయకులు



విడపనకల్లులో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు



ఇప్పేరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



శెట్టూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

భవనంపై నుంచి కింద పడి యువకుడి మృతి

కళ్యాణదుర్గం: భవనంపై నుంచి ప్రమాదవశాత్తు కింద పడి ఓ యువకుడు మృతి చెందాడు. కళ్యాణదుర్గంలోని ఎన్టీఆర్ కాలనీలో నివాసముంటున్న నారాయణప్ప రెండో కుమారుడు దాసరి వినోద్ (32) పెయింటింగ్ పనులతో కుటుంబానికి చేదోడుగా నిలిచాడు. సోమవారం ఉదయం స్థానిక స్టేట్ బ్యాంక్ సమీపంలో నూతనంగా నిర్మించిన నాలుగు అంతస్తుల భవనానికి పెయింటింగ్ పనుల్లో నిమగ్నమయ్యాడు. ఈ క్రమంలో 3వ అంతస్తు నుంచి కిందకు వస్తుండగా అదుపు తప్పి ఒక్కసారిగా కిందపడ్డాడు. గమనించిన తోటి కార్మికులు వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అయితే కుమారుడి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తండ్రి చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

అర కిలో వెండి సామగ్రి అపహరణ

రాయదుర్గం టౌన్: స్థానిక 28వ వార్డులోని చన్నవీర స్వామి గుడి ప్రాంతంలో నివాసముంటున్న లక్ష్మీదేవి ఇంట్లో చోరీ జరిగింది. బీరువాలోని అర కిలో వెండి సామగ్రి, రెండు సెల్‌ఫోన్లు, బ్యాంక్ డిపాజిట్ బాండ్లను అపహరించుకెళ్లినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

5 నుంచి సమ్మెబాట

కూడేరు: మండలంలోని పీఏబీఆర్ డ్యాం వద్ద ఏర్పాటు చేసిన సత్యసాయి తాగునీటి ప్రాజెక్ట్‌లో పని చేస్తున్న కార్మికులు, అఖిల భారత రైతు కూలీ సంఘం నేతలతో కలిసి కూడేరులో ఎంపీపీ నారాయణ రెడ్డి చాంబర్‌లో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డిని సోమవారం కలిశారు.అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి రాయుడు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

బొమ్మనహాళ్: అనుమతి లేకుండా అక్రమంగా కర్ణాటకకు ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్‌ఐ నబీరసూల్ సోమవారం తెలిపారు. ఉద్దేహాళ్ వేదావతి హగరి నది నుంచి ఇసుకను తరలిస్తుండగా ఆంధ్ర సరిహద్దు వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. బళ్లారికి చెందిన టిప్పర్ డ్రైవర్ వీరూపాక్షి నాయక్, టిప్పర్ యజమాని రామకృష్ణపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

నకిలీ మందులు విక్రయిస్తే చర్యలు

విడపనకల్లు: నకిలీ ఎరువులు,క్రిమి సంహారక మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని ఏఓ పెన్నయ్య డీలర్లను హెచ్చరించారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఆంధ్ర ఎరువుల విక్రయాలు చేసే డీలర్లతో ఏఓ సమావేశం ఏర్పాటు చేశారు.

ప్రతి సమస్యనూ పరిష్కరించాలి

కళ్యాణదుర్గం: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి సమస్యనూ పరిష్కరించాలని ఆర్డీఓ డాక్టర్ రాణీసుస్మిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డివిజన్ స్థాయిలో పలు సమస్యలు అందాయి.

మొక్కలు నాటి సంరక్షించుకుందాం

గుమ్మఘట్ట: ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మండలంలోని బీటీపీ గ్రామంలో వున్న కేజీబీవీలో వనమహోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షబానా బేగం, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌ఐకు సన్మానం

బొమ్మనహాళ్: నూతన ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన నబీ రసూల్‌ను వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం సన్మానించారు. మండలంలో శాంతిభద్రతలకు పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఎస్‌ఐ కోరారు. మండల కన్వీనర్ రామాంజనేయులు, మాజీ కన్వీనర్ ఈశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, పయ్యావుల సత్యన్న, పరమేశ్వర, ప్రసాద్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, కృష్ణ, అనిల్‌రెడ్డి, వీరన్నగౌడ్, వెంకటేశులు, తిప్పేస్వామి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి

వజ్రకరూరు: సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని గడేహోతూరు వైద్యాధికారి మారుతీ సూచించారు. సోమవారం చాబాల గ్రామంలో వైద్య బృందం పర్యటించింది. మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఎంఎల్‌హెచ్‌పీ పావని పాల్గొన్నారు.

పోషకాహార లోపంతో అనేక సమస్యలు

రాయదుర్గంటౌన్: పోషకహార లోపంతో రక్తహీనత హీనత వస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ, కేజీబీవీ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి తెలిపారు. సోమవారం పట్టణ శివారులోని కేజీబీవీలో పౌష్టికాహార మాసోత్సవాన్ని నిర్వహించారు.

సామాన్యుడిపై ధరల భారం సరికాదు

రాయదుర్గంటౌన్: నిత్యావసర ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, సామాన్యుడిపై ధరల భారం తగదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున అన్నారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి, ధర్నా చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డీటీ రఘుకు అందజేశారు.